ప్రజాశక్తి

ఆదివారం 28 జనవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కళాకారులను సత్కరించిన నేతలు

శ్రమ కేంద్రంగానే సమాజ నిర్మాణం

ప్రొఫెసర్ హరగోపాల్

ఘనంగా ముగిసిన లెనిన్ శత వర్ధంతి 'ఆట పాట మాట'

లెనిన్ విగ్రహం వద్ద కళాప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

లెనిన్ సెంటరులో గేయాలు ఆలపిస్తున్న కళాకారులు

పనులు చేశాం... బిల్లులు రాలేదు...

- జడ్‌పిలో అధికారపక్ష సభ్యుల ఆగ్రహం
- ధాన్యం కొనుగోలులో లోపాలను సరిచేయాలని సభ్యుల డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : "గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలు చేయమన్నారు, చేశాము.. కానీ ఇప్పటి వరకు బిల్లులు మాత్రం మంజూరు కాలేదు.. ఇలా అయితే ఎలా ? అసలే ఎన్నికలు సమీపిస్తున్నాయి, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అభివద్ధి పనులు చేశాము, ఇటువంటి తరుణంలో బిల్లులు రాకపోతే మా పరిస్థితి ఏమిటి?" అని అధికార పార్టీకి చెందిన పలువురు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు ప్రశ్నించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనేక లోపాలున్నాయని, వీటివల్ల జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన శనివారం జరిగింది. మచిలీపట్నంలో జరిగిన ఈ సమావేశంలో కష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల కలెక్టర్లు పి.రాజబాబు, ఎస్.డిల్లీరావు, ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గహ నిర్మాణ, వ్యవసాయం, జిల్లా పౌర పౌర సరఫరాల సంస్థ, నీటి పారుదల శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఉమ్మడి కృష్ణాజిల్లాను ప్రగతి పథంలో అగ్రభాగాన నిలిపేందుకు అన్ని విధాలా కషి చేస్తున్నామన్నారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికను కూడా అందించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో ఈఏడాది కూడా రూ.18 లక్షలతో స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. ప్రత్యేక ట్యూషన్ల నిర్వహణ సమయంలో పౌష్టికాహారం నిమిత్తం రూ.13 లక్షలతో

(మిగతా 6లో)

జడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, చిత్రంలో కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు, ప్రసన్న వెంకటేష్ తదితరులు

రూ.226.32 కోట్ల మిగులు బడ్జెట్‌కు ఆమోదం

2024-25 సంవత్సరానికి రూ.226.32 కోట్ల మిగులు బడ్జెట్‌ను ఆమోదిస్తూ సమావేశం తీర్మానించింది. జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాలతో కలిపి 2024-25 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిల్వ రూ.211 కోట్లా 99 లక్షల 99 వేలు 440 కాగా, ఆదాయం అంచనా రూ.957 కోట్లా 36 లక్షల 88 వేల 573గా చూపారు. ఖర్చు అంచనా రూ.943 కోట్లా 4 లక్షల 90 వేల 529గా, ముగింపు నిల్వ రూ.226 కోట్లా 31 లక్షల 97 వేల 484గా అంచనా వేశారు. అలాగే 2023-24 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిల్వ రూ.201 కోట్లా 93 లక్షల 9 వేల 486లు కాగా, ఆదాయం అంచనా రూ.842 కోట్లా 4 లక్షల 41 వేల 196 లుగా, ఖర్చు అంచనా రూ.831 కోట్లా 97 లక్షల 51 వేల 242గా, ముగింపు నిల్వ రూ.211 కోట్లా 99 లక్షల 99 వేల 440లుగా అంచనా వేసి సమావేశం ఆమోదించింది. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 2023-24లో విడుదలైన అంచనా మొత్తం రూ.40 కోట్లుగాను, వ్యయం రూ.37 కోట్లా 80 లక్షల 44 వేల 589లుగా చూపారు. 2024-25లో అంచనా మొత్తం రూ.45 కోట్లుగాను, వ్యయం అంచనా రూ.45 కోట్లుగాను చూపారు.

విజయవాడ ఎంపి బరిలో

సుజనా చౌదరి?

- పరిశీలిస్తున్న టిడిపి పెద్దలు !

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త సుజనా చౌదరి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకవేళ టిడిపి, జనసేన, బిజెపి మధ్య పొత్తు కుదిరితే ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అధికార వైసిపి విజయవాడ ఎంపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఇప్పటికే ఆ పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా కేశినేని నానికంటూ ఒక ప్రత్యేక వర్గం ఉందని, దీంతో ఎన్నికల్లో ప్రభావం చూపగలరని వైసిపి భావిస్తోంది. అంతేకాకుండా దశాబ్దకాలం పాటు టిడిపిలో ఉండటం వల్ల తనకు ఉన్న పరిచయాలతో ఆ పార్టీలోని నేతలు, కార్యకర్తలను తన వైపుకు మొగ్గు చూపే విధంగా పావులు కదుపుతారని, దీంతోపాటుగా పార్టీ మారడం వల్ల ఇటు వైసిపి నేతలు, కార్యకర్తలు తప్పకుండా పని చేస్తారని, ఇవి రెండూ కేశినేని నాని విజయవాడ వైసిపి ఎంపి అభ్యర్థిగా గెలిచేందుకు దోహద పడతాయని ఆ పార్టీ పెద్దలు అంచనా వేస్తున్నారు. ఈనేపథ్యంలో టిడిపి ఆలోచనలో పడింది. వైసిపి వ్యూహాలకు చెక్ పెట్టాలని చూస్తోంది. స్థానికత కలిగి గెలిచే సత్తా ఉన్న వారిని అభ్యర్థిగా పెట్టాలని భావిస్తోంది. అంతేకాకుండా ఖర్చు పెట్టుకొనే ఆర్థిక స్థోమత కలిగినిన అభ్యర్థి కోసం చూస్తోంది. ఎంపి నాని సోదరుడు చిన్నీ పేరు వినిపిస్తున్నా అంత కంటే బలమైన వ్యక్తి అయితే బాగుటుందనే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

ఈనేపథ్యంలో సుజనా చౌదరి పేరు తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. ఆయన సొంత జిల్లా కావడం, ఆర్థికంగా స్థోమత కలిగి ఉండటంతో ఆయనను పోటీలోకి దింపితే గెలుపు ఓటములు ఎలా ఉంటయనే దానిపై టిడిపి అధిష్టానం దృష్టి సారించినట్లు తెలిసింది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుల్లో ఆయన ఒకరనే పేరుంది. బిజెపితో టిడిపి సంబంధాలు కొనసాగించడంలో సుజనా చౌదరిదే కీలక పాత్ర. ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల గెలుపునకు ఆయన పని చేస్తారని భావిస్తున్నారు. పొత్తులు కొలిక్కి వస్తే బిజెపి అభ్యర్థిగాగానీ, లేకపోతే టిడిపి నుంచిగానీ విజయవాడ ఎంపి అభ్యర్థి పోటీ చేసే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే విజయవాడ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తానని గత జూన్‌లోనే ఆయన స్వయంగా వెల్లడించారు. అధిష్టానం ఖరారు చేస్తే తప్పకుండా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈనేపథ్యంలో సుజనా చౌదరి అయితే మంచి అభ్యర్థి అవుతారని పార్టీ పెద్దలు ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

మంచు అందాలు...

విజయవాడ సమీపంలోని యనమలకుదురులో శనివారం తెల్లవారుజామున కురిసిన మంచుతో ప్రకృతి శోభాయమానంగా కనిపించింది. ఈ అందాలను ప్రజాశక్తి తన కెమెరాలో బంధించింది.



- ఫొటోలు ఎ.రామచంద్రరావు

క్రీడా విధానాన్ని ప్రకటించాలి

వార్త 8లో

సంక్రాంతి క్రీడా పోటీ విజేతల బహుమతి ప్రదానంలో సిహెచ్.బాబూరావు

దుర్గగుడికి సందర్శకుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి శనివారం, వరుస సెలవులు కారణముగా అమ్మవారి దర్శనార్థం అధిక సంఖ్యలో సందర్శకులు, యాత్రికులు విచ్చేశారు. రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య అర్జిత సేవల్లో పాల్గొన్నారు. దేవాలయంలో తప్పిపోయిన బాలికను మైకు ప్రచార కేంద్రం ద్వారా తిరిగి వారి తల్లిదండ్రులకు చైర్మన్ అప్పగించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - మైలవరం : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపిఎస్‌ఎస్‌డిసి) ఆధ్వర్యంలో స్థానిక లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైలవరం పరిసర ప్రాంతాలలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో మూడు నెలల పాటు ఉచితంగా నిర్వహించే బ్యూటీషియన్‌కు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డేటా ఎంట్రీ కోర్సులలో ప్రత్యేక శిక్షణ ఇస్తామని శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.పదో తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు వచ్చే నెల 4 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువ పత్రాలు అందజేస్తామన్నారు. టెన్త్ మార్క్స్ లిస్ట్, ఆధార్ కార్డు, ఈమెయిల్ ఐడి, మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించవలెన్నారు. పూర్తి వివరాల కోసం 8247766718, 9490635936 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నందిగామ రూరల్ సిఐగా చంద్రశేఖర్

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ రూరల్ సిఐగా పి.చంద్రశేఖర్ శనివారం కంచికచర్లలోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సిఐగా పనిచేసిన ఐవి నాగేంద్ర కుమార్ విజయవాడ స్పెషల్ బ్రాంచ్ సిఐగా బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో పి.చంద్రశేఖర్‌ను నందిగామ రూరల్‌కు బదిలీ చేశారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయన నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : సమాజంలో పేదవారికి సేవా సంస్థలు చేస్తున్న సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ భో శెట్టి జ్యోతి బ్రహ్మం అన్నారు. మండల పరిధిలోని అనిగండలపాడులో శుక్రవారం రాత్రి అమ్మ నాన్న సోషల్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు అనాథలకు, నిరు పేదలకు దుప్పట్లు, చీరలు, లుంగీలు, పంపిణీ చేశారు. ఈ సంస్థను స్థాపించిన గ్రామానికి చెందిన దోర్నాల నాగయ్యను ప్రత్యేకంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కనకపూడి. భాస్కరరావు, మండల సిపిఎం కార్యదర్శి గురవయ్య, ఉపాధ్యాయులు దానయ్య, నాగేశ్వరరావు, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ మధుకు మాతృ వియోగం

ప్రజాశక్తి - నందిగామ : కంచల సర్పంచ్ చలమల మధు తల్లి సత్యవతి శనివారం మృతి చెందారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ శనివారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎలక్ట్రికల్ ఎఇకి సత్కారం

ప్రజాశక్తి - మైలవరం : బిసిపిడిసిఎల్ కంపెనీ స్థాయిలో మూడు జిల్లాల ఉత్తమ సెక్షన్ అధికారిగా అవార్డు పొందిన ఎఇ పర్వతనేని సాంబశివరావును శనివారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఆపరేటర్ల కృషి ఫలితంగానే తనకు అవార్డు దక్కిందన్నారు. తనకు వచ్చిన అవార్డు విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఒక్కరిదన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జె.అనిల్ కుమార్, లైన్ మెన్స్ రాంబాబు, సుందర్ సింగ్, గణపతి రెడ్డి, రాజశేఖర్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులకు డాక్టరేట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని డి.ఎ.వి పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ధూపం గంగా భవాని, తెలుగు ఉపాధ్యాయుడు తేరా డేవిడ్ రాజు తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు, ప్రాచ్య భాషా విభాగంలో విభాగాధిపతి ఆచార్య ఇరపని మాధవి పర్యవేక్షణలో కనమలూరు వెంకట శివయ్య రచనలు - సమీక్ష అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి, డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. మౌఖిక పరీక్ష నిర్వహించిన ఆచార్యులు, పరిశోధకులు ఆమె నైపుణ్యాలను ప్రశంసించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు, ప్రాచ్య భాషావిభాగంలో డాక్టర్ చింతపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో విడుదల సాంబశివరావు సాహిత్యం - సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి, డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ డాక్టరేట్ సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మన్మోహన్, తదితర ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు అభినందించారు.

అభివృద్ధి పనులకు ఉదయభాను ప్రారంభోత్సవం

రైతు భరోసా కేంద్రం ప్రారంభిస్తున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని చిల్లకల్లు గ్రామంలోని జంగాల కాలనీలో రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రెయిన్లు, రూ.83 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌ను శుక్రవారం ఉదయభాను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా కొనసాగాయన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం మొదలు విక్రయం దాకా సకల సేవలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని వ్యవసాయ రంగంతోపాటు విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2008లో తాను శంకుస్థాపన చేసిన టిటిడి కళ్యాణ మండపం, ఉక్కు కళావేదిక నిర్మాణానికి నిధులున్నా అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. రూ.14 కోట్లతో చిల్లకల్లు జగ్గయ్యపేట ఫోర్ లైన్ నిర్మాణం చేపట్టడంతో పాటు మరొక కోటి రూపాయల వ్యయంతో సెంట్రల్ డివైడింగ్ లైట్స్ ని ఏర్పాటు చేశామన్నారు. నాలుగు కోట్లతో ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి చేశామ తెలిపారు.

అమృత సాయిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమృత సాయి ఇంజినీరింగ్ కళాశాల నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్‌లో 13 మంది విద్యార్థులు ఉద్యోగావకాశాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సుదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. కంపెనీ హెచ్.ఆర్.ప్రతినిధులు కళాశాలలో బిటెక్, ఎంబిఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్.ఆర్.ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో 13 మందిని కంపెనీ తరుపున సాఫ్ట్‌వేర్ అసోసియేట్స్‌గా ఎంపిక చేసి 3 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ అవకాశాలకు ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ & కరెస్పాండెంట్ కె.రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ బి.రామారావు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పిల్లలకు సువర్ణ ప్రాసన

ప్రజాశక్తి - వీరులపాడు : గోవనం ట్రస్ట్ వారిచే పిల్లలకు సువర్ణప్రాసన మండలంలోని నరసింహారావు పాలెంలో నిర్వహించారు. గోవనం ట్రస్ట్- ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటరమణ మాట్లాడుతూ సువర్ణప్రాసన అంటే బంగారంతో చేసిన ఒక చూర్ణమని తెలిపారు. దీనిలో తేనె, నెయ్యి, శతావరి, అశ్వగంధ మూలికలుంటాయన్నారు. ఈ ద్రవం తీసుకోవడం వల్ల శారీరక దఢత్వం, మానసిక స్థితి, వ్యాధి నిరోధకత మెరుగుపడుతుందని తెలిపారు. దీనిని పుట్టిన బిడ్డ నుండి 15 సంవత్సరాలు పిల్లలు వరకు తీసుకోవచ్చు అని తెలిపారు. 200 మంది చిన్నారులకు ఈ ద్రవాన్ని బిందు రూపంలో సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరావు, గోవనం ట్రస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకట రమణ, గోవనం ట్రస్ట్ వాలంటీర్ రాజేష్ కుమార్ అందజేశారు.

ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల, వీరులపాడు మండలాల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎలక్ట్రిషియన్స్ యూనియన్ జెండాను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌ను ఎలక్ట్రీషియన్స్ యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రమేష్, పోశం వీరబాబు, వెంకటరత్నం, సురేష్, పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, నాయకులు గురవయ్య, అనుమోలు వాసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని వాగ్దేవి, జిఎంఆర్‌సి కాలేజి విద్యార్థులచే కమల థియేటర్ నుండి యస్.టి.ఆర్ సర్కిల్ వరకు వాక్ థాన్ కార్యక్రమాన్ని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.రవి కుమార్ మాట్లాడుతూ కారు డ్రైవింగ్ చేసే వారు కచ్చితంగా సీటు బెల్టు పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఏ వాహనాన్నైనా డ్రైవింగ్ చేసే డ్రైవర్లు వాహనానికి సంబంధించిన కాగితాలు ఫోర్స్‌లో ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి, జేఆర్సి కాలేజి విద్యార్థులు, బివి సాగర్ అకాడమీ క్రీడాకారులు, వాహన డీలర్లు, కెసిపి సిమెంట్స్ సంస్థల సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నందిగామ :** వాహనాలు నడిపేటప్పుడు క్రమశిక్షణ కలిగి ఉండాలని నందిగామ ఆర్‌టిఒ పద్మావతి పేర్కొన్నారు. నందిగామ ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం, నందిగామ నుండి గాంధీ సెంటర్ మీదుగా 'వాక్ థాన్' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ పద్మావతి మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎస్ రాజు మాట్లాడుతూ అవగాహన లేకుండా వాహనాలు నడపడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ, పరిపాలన అధికారి బిఎస్‌కె ప్రభాకర లింగం, పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, పిఎస్సి బోస్ డ్రైవింగ్ స్కూల్, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనింగ్ డ్రైవరు పాల్గొన్నారు. (ప్ర.వి)

సచివాలయం-1 జట్టుకు అభినందనలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్రలో భాగంగా జరుగుతున్న వివిధ రకాల క్రీడలలో మైలవరం నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో రెడ్డిగూడెం సచివాలయం - 1 జట్టు మూడో స్థానం సాధించింది. గెలుపొందిన జట్టు కెప్టెన్ చింతిరాల కిషోర్, వైస్ కెప్టెన్ వెంపటి వెంకటేశ్వరరావును జట్టు సభ్యులను అధికారులు అభినందించారు.

41వ డివిజన్‌లో ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం 41వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో గడప గడపకు వైసిపి కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి షేక్ ఆసిఫ్ 128 వ సచివాలయం పరిధిలో గడప గడపకి వెళ్లి ప్రజలను కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా, వైద్యం, విజయవాడ నగరాభివద్ధికి చేసిన కృషిని వివరించారు. నవరత్నాలు ద్వారా అందుతున్న పథకాలు వివరాలు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు యలకల చలపతిరావు, పి.చైతన్య రెడ్డి, యరడ్ల ఆంజనేయ రెడ్డి, గుడివాడ నరేంద్ర రాఘవ, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్, స్టేట్ మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రంలో పేదరిక నిర్మూలన వైసిపి పాలన ధ్యేయమని తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాసు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద డ్వాక్రామహిళలకు వైఎస్ఆర్ ఆసరా నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్వామి దాసు మాట్లాడుతూ, గతంలో ఐదేళ్లకు ఒకసారి పేదరికం నిర్మూలిస్తామంటూ, నాయకులు దళిత వాడల్లో పర్యటిస్తుంటారని తెలిపారు. నాలుగు దఫాలుగా మండలానికి 53 కోట్లు వచ్చినట్లు దాసు వివరించారు.

ఓట్లు పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి - గంపలగూడెం : తమ గ్రామంలో 40 ఓట్లు అక్రమంగా తొలగించారంటూ, శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండలంలోని గాదెవారిగూడెం గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు తన బృందంతో శనివారం కార్యాలయానికి వచ్చి ఇటీవల వరకు ఓటర్ లిస్టులో ఉన్న ఓట్లను రీసెంట్‌గా, తొలగించారని ఆరోపించారు. అధికార ప్రభుత్వ నాయకులు కావాలనే మా గ్రామంలో ఈ దురాగతానికి పాల్పడ్డారని శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పునరుద్ధరణకు కషి చేయనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ రాధికా రాణి హామీ ఇచ్చారు.

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

స్వచ్ఛ సుందర చల్లపల్లికి 3 వేల రోజులు పూర్తి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం మూడు వేల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి సభ్యులను అభినందించిన కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ . శనివారం ఉదయం 5 గంటలకు ఈ కార్యక్రమానికి హాజరై స్వచ్ఛ సుందర చల్లపల్లి సభ్యులను అభినందించారు. జనసేన పార్టీ సప్త సిద్దాంతల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివద్ధి ప్రస్థానంలో భాగంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి సభ్యులతో కలిసి బండ్రెడ్డి రామకష్ణ, చల్లపల్లి మండల జనసైనికులు విధులను శుభ్రం చేశారు.. ఈ సందర్భంగా బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని మనస్ఫూర్తిగా కోరారు. ఇప్పటికే పలువురు స్వచ్ఛందంగా స్టార్ ఆఫ్ ఐటి కంపెనీలు చల్లపల్లిలో నడుపుతున్నారు.. భవిష్యత్తులో మరిన్ని స్టార్ అప్ ఐటీ కంపెనీలు చల్లపల్లిలో వచ్చేలా కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ , కష్ణా జిల్లా కార్యదర్శి చీమటి రవివర్మ , చల్లపల్లి మండల అధ్యక్షులు చోడగం విమల్ కష్ణా , చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అవనిగడ్డ నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ సూదాని నందగోపాల్ పాల్గొన్నారు.

సిఐను సన్మానిస్తున్న దృశ్యం

చల్లపల్లి సిఐకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సీఐగా ప్రశంసా పత్రం అందుకున్న చల్లపల్లి సీఐ సీహెచ్.నాగప్రసాదుకు శనివారం చల్లపల్లి పంచాయతీ పార్కులో వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. పురస్కారం అందు కున్న సీఐకు అభినందనలు తెలియచేసి దుశ్శాలు వాలతో సత్కరించారు. జొన్నకూటి వాసుదేవరావు, కేశనకుర్తి శరత్ బాబు, కొల్లూరి రామాం జనేయులు, జీవీ.తాతారావు, పట్నాల రాజా, వాకర్స్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం, నాగన్న చెరువు గ్రామ పంచాయతీ నెహ్రు నగర్ ఉన్నత పాఠశాలకు గ్రామ ప్రముఖులు మునిపల్లి అబ్రహం 12,000 రూపాయల విలువగల మైక్ సెట్‌ను సర్పంచ్ అరుణకుమారి చేతుల మీదగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గంగుల కాశీ విశ్వేశ్వర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ బాలబాలకలు క్రమశిక్షణతో ఉండి, పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు

తీసుకు రావాలను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,, విద్యాకమిటీ అధ్యక్షులు కళ్యాణ్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సహకార బ్యాంకులో చోరీకి యత్నం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బిబి గూడెం కష్ణాజిల్లా సహకార సంఘం బ్యాంకులో శనివారం తెల్లవారుజామున దొంగలు చోరీకి యత్నం చేసారు. సేకరించిన వివరాల ప్రకారం షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి దొంగలు ప్రవేశించారు. బ్యాంకులో బీరువా తాళాలు పగుల కొట్టడంతో పాటు ఇతర పరికరాలు వస్తువులు ధ్వంసం చేసారు. ఈ విషయం తెలుసుకున్న బ్యాంకు సెక్రటరీ విజయలక్ష్మి వచ్చి మొత్తం పరిశీలించారు. బ్యాంకులో నగదు, ఇతర వస్తువులు, రికార్డులు చోరీకి గురి కాలేదని చెప్పారు. బ్యాంకులో నగదు, బంగారు ఆభం´ణాలు రికార్డులు చోరీకి గురి కాకపోవడంతో ఊపిరి పీల్చు కున్నారు. గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రంలో విద్యాభివద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేష కషి చేస్తుందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కాలేజీలో ఫేర్వెల్ డే వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థుల ఆనందోత్సవాలు నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ బాబు మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. చల్లపల్లి ఎస్ఐ సిహెచ్ చినబాబు మాట్లాడుతూ చదువుతోపాటు మంచి స్నేహితుడు కూడా



తల్లిదండ్రులను సత్కరిస్తున్న దృశ్యం

ముఖ్యమేనని, చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రమశిక్షణతో కష్టపడి చదివి విజయాలు సాధించాలని కోరారు. గత సంవత్సరం పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ సిహెచ్ చినబాబు చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేసి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్, కళాశాల అధ్యాపకులు పర్యవేక్షించారు.

సిఐను సన్మానిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు కొత్తపేట గ్రామంలో ఎస్సీ కాలనీలోని ఆర్.సి.యం చర్చ్ 20వ వార్షికోత్సవ వేడుకల్లో ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జనసేన పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు చిలకల పూడి పాపారావు పాల్గొన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో పాపారావు పాల్గొని చర్చికి రూ. 5 వేల విరాళం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన బొంతు నాగరాజు కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 5 వేల సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. జనసేన పార్టీ నాయకులు మతి సుబ్రమణ్యం, జిల్లా కార్య దర్శి గాజుల శంకర్రావు, గుగ్గిలం అనిల్ పాల్గొన్నారు.

జయహో బిసి సభలు విజయవంతం పట్ల హర్షం

ప్రజాశక్తి-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో నిర్వహిస్తున్న జయహో బీసీ సభలు విజయవంతం కావడం పట్ల కష్ణాజిల్లా టిడిపి నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన చల్లపల్లిలో విలేఖరులతో మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు నేపథ్యంలో త్వరలో జరుగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం పెంచాలన్నారు. సీట్ల సర్దుబాటును బట్టి బీసీ జనాభా దామాషా ప్రకారం విరుపార్టీలు సీట్లు కేటాయించి చట్ట సభలకు ఎన్నికైయలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రంగబాబుకు ఆళ్ల పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం : ఇటీవల వైసిపి కార్యకర్తల దాడికి గురై తీవ్ర గాయాలపాలై గన్నవరం మండలం చినఅవుటపల్లిలో ని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గన్నవరం పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కాసరనేని రంగ బాబును శనివారం సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పరామర్శించారు. రంగబాబు త్వరగా కోలుకొని తిరిగి ప్రజా, రాజకీయ జీవితంలో పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ పాలసీతో రైతులు అగచాట్లు

- జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ



ప్రజాశక్తి-ఘంటసాల : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం విక్రయించుకునే విషయంలో ప్రభుత్వ పాలసీ కారణంగా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని రైతు నాయకులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఘంటసాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2023 డిసెంబర్లో అనుకోకుండా తుఫాన్ రావటంతో 80 శాతం వరి పొలాలు ఈ ప్రాంతంలో తడిసి కుప్పలు వేయలేని దుస్థితి నెలకొందన్నారు. ధాన్యం చాలా వరకు పాడైయిందన్నారు. ధాన్యం అమ్ముకోవటంలో ప్రభుత్వ విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. మొదట ఆన్లైన్ పేరుతో ధాన్యం కొనుగోలు చేపట్టగా, అప్పుడు స్థానికంగా ఉన్న మిల్లులకు రైతులు ధాన్యం తోలుకున్నారని తెలిపారు. కానీ అనంతరం ఆన్లైన్ విధానం ద్వారా డ్యామేజ్ అయిన ధాన్యం రూ.1500 నుంచి రూ.1400ల ధర చెల్లిస్తున్నారని తెలిపారు. ఓపెన్ మార్కెట్లో అమ్ముకోలేకపోతున్నా మని, ఆన్లైన్ ద్వారా రైతు భరోసా కేంద్రానికి వంపిస్తే మిల్లుకు తరలిస్తున్నారని, 20 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల దూరం వరకు దాన్యం విక్రయించటానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై అధికారులు తక్షణమే స్పందించే రైతుల బాధలు అర్థం చేసుకొని దగ్గరలో ఉన్న మిల్లులకు ధాన్యం విక్రయించుకునేలా చర్యలు చేపట్టాలని, ధర సరిగా నిర్ణయించాలని కోరారు.

షర్మిలకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ షర్మిల విజయవాడ రాగా ఆమెను అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అందే శ్రీరామ్ మూర్తి శుక్రవారం కలిసి అభినందించడంతోపాటు అవనిగడ్డ సీటు తనకు కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించినట్లు తెలిపారు. షర్మిలతో పాటు మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజును కలసి రుద్రరాజుకు పార్టీ ఉన్నత పదవి కట్టడంతో ఆయనకి కూడా అభినందనలు తెలిపినట్లు శ్రీరామ్ మూర్తి చెప్పారు.

హోరాహోరీగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలు కబడ్డీ క్రీడాంశం కు సంబంధించి శనివారం గన్నవరం మహిళా జట్టు ఉంగుటూరు మండలం జట్టు పై గెలిచి ప్రధమ స్థానం కైవసం చేసుకుంది. మూడవ స్థానంలో విజయవాడ రూరల్ జట్టు నిలిచింది. అలాగే పురుషుల విభాగం లో గన్నవరం మండలం జట్టు విజయవాడ రూరల్ మండలం జట్టుపై విజయం సాధించిది.మూడవ స్థానం లో బాపులపాడు జట్టు కు దక్కినట్లు గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. కాగా పోటీలు క్రీడల ప్రత్యేక అధికారి మహ్మద్ హాజీ బేగ్, ఎంపిడిఓ సత్య కుమార్ పర్యవేక్షణలో జరుగతున్నాయి. **ప్రజాశక్తి-చల్లపల్లి** : అవనిగడ్డ నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో శనివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో చల్లపల్లి జట్టు ఘన విజయం సాధించింది. అవనిగడ్డ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం చల్లపల్లి మ్యాచ్ నిర్వహించారు. చివరి వరకు ఉత్కంఠంగా సాగిన మ్యాచ్‌లో చల్లపల్లి జట్టు విజయం సాధించింది. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పామర్రు కబడ్డీ బాయ్స్ జట్టు, పమిడిముక్కల బాలికల జట్టు విజయం సాధించిందని డిఎల్‌డిఓ నాంచారయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రజల్లో నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో ప్రావీణ్యం సాధించ డానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎండిఓ రామకష్ణ, కబడ్డీ కోచ్ కళ్యాణ్, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో...

పమిడిముక్కలలో..

రాజ్యాంగ రక్షణ కోరుతూ ర్యాలీ

ర్యాలీలో కెవిపిఎస్ నాయకులు

విజయవాడ : మతసామరస్యతకు – రాజ్యాంగ రక్షణకు దీక్షభూని కెవిపిఎస్, పూలేఅంబేద్కర్ ట్యూషన్ పాయింట్ సంయుక్తంగా విజయవాడ మాచవరం టిఎంఆర్ అండ్ సిఎమ్ఎస్ స్కూల్ 8,9,10 తరగతుల విద్యార్థులు జాతీయ నాయకుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రమాల్యాద్రి పాల్గొని రాజ్యాంగ పీఠికను వివరించారు. బిఎస్‌పి నాయకులు కెవి.కోటేశ్వరరావు, హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, వారి సహచర ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ నాగదేశి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

31న సిఆర్‌డిఎ రైతుల ప్లాట్లకు లాటరీ

విజయవాడ : ఎపి సిఆర్‌డిఎ పరిధిలో భూ సమీకరణ పథకంలో రైతులకు కేటాయించబడిన నివేశన, వాణిజ్య స్థలాలు భూ సేకరణలో ఉండటంతో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేందుకు శనివారం జరగాల్సిన లాటరీ విధానాన్ని 31వ తేదీకి వాయిదా వేశారు. వెలగపూడిలో 31వ తేదీ ఉదయం 11 గంటలకు, ఐనవోలులో మధ్యాహ్నం 12 గంటలకు, ఉద్దండరాయనిపాలెం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు, నేలపాడు మధ్యాహ్నం 1 గంటకు, శాఖమూరు మధ్యాహ్నం 1.30 నిమిషాలకు, తుళ్లూరు – 1, 2 ప్రాంతాలకు మధ్యాహ్నం 2.30 నిమిషాలకు, అనంతవరంలో మధ్యాహ్నం 3.30 నిమిషాలకు జరుగుతుందని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజక వర్గం విద్యాధర పురం నాలుగు స్తంభాల సెంటర్‌లో గల ఈద్గా గ్రౌండ్, షాది ఖానాలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మెగా మెడికల్ క్యాంపును టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఎస్ బేగ్, తెలుగు యువత నాయకులు కాండ్రకుల రవీంద్ర ప్రారంభించారు. జనరల్ మెడిసిన్, షుగరు, బిపి, జ్వరాలు, జలుబు, గుండె పరీక్షలు మరియు ప్రసూతి పరీక్షలు. కంటి పరీక్షలు మెగా మెడికల్ క్యాంపులో నిర్వహించారు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, కెపి రోటరీ ఐ హాస్పిటల్, సెంటిని, స్వర, టాప్‌స్టార్, శ్రేయాస్ ఆర్థో, ప్రవంతి హాస్పిటల్స్ వారు ఈ మెడికల్ క్యాంప్‌లో పాల్గొని పేదలకు సేవలు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ తాము నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో విద్యాధరపురం, భవానీపురం ప్రాంతాలకు చెందిన సమారు 3863 మంది పాల్గొని ఉచిత మెడికల్ సేవలు పొందినట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరమైన ప్రజలందరికీ వచ్చే నెల 9వ తేదీన ఉయ్యూరు రోటరీ క్లబ్ నందు ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పత్తి నాగేశ్వరరావు, యేదుపాటి రామయ్య, కేసీఆర్ ఆర్ శర్మ, షేక్ ఆషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుదలతోనే లక్ష్యసాధన

విద్యార్థులతో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు పట్టుదల, నిర్విరామ కృషితో ముందుకు సాగినప్పుడే లక్ష్య సాధన సాధ్యమవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం.కోటేశ్వరరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'జీవిత నైపుణ్యాలు, లక్ష్యాన్ని సాధించటం ఎలా?' అంశంపై సదస్సును శనివారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఎం. కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలన్నారు. అప్పుడే దాని సాధనకు కష్టపడతారన్నారు. గమ్యం లేని ప్రయాణం లక్ష్యం లేని జీవితం వృథా అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి రంగాల్లో రాణించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ హెచ్.నరేంద్రకుమార్ నిర్వహించగా, అధ్యాపకులు బి.మోహనతేజ, కె.రాధ పాల్గొన్నారు.

గ్రూప్ 2పై పూర్తి అవగాహన అవసరం

ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జమలపూర్ణమ్మ, లక్ష్మణరావు, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రూప్ 2 అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు చిన్న చిన్న పొరపాట్లు చేసి ఒక్క మార్కు తేడాతో ఉద్యోగాన్ని కోల్పోతున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు పూర్తి అవగాహనతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గ్రూప్ 2 సిలబస్‌ను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో ఓర్పుతో చదివి పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వాలని, కట్ ఆఫ్ మార్కులు సాధించి ఉద్యోగాలను పొందాలని కోరారు. ప్రిపేర్ అయ్యే విద్యార్థులు అందరూ ఒక ప్రత్యేకమైన స్టాండర్డ్ బుక్స్‌ను చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని సూచించారు. తెలుగు అకాడమీ పుస్తకాలను ప్రభుత్వం వారు ఇటీవల కాలంలో నూతనంగా అచ్చువేసిన గ్రూప్ టూ సంబంధించిన పుస్తకాలను చదివితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. తిప్పరపల్లి జమల పూర్ణమ్మ మాట్లాడుతూ కావలసిన పుస్తకాలను 15 రోజుల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రేడ్ వన్ అధికారిణి కె.రమాదేవి మాట్లాడారు. ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు రచించిన ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ పుస్తకాన్ని, భారత సమాజం స్టడీ మెటీరియల్ పుస్తకాలను గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ జమలపూర్ణమ్మ ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులందరికీ ఉచితంగా అందజేశారు.

గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుజరాత్ టూరిజం ఆధ్వర్యంలో నగరంలో వైబ్రెంట్ గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. గుజరాతీ వంటకాల వైవిధ్యమైన రుచులను ఈ ఫుడ్ ఫెస్టివల్ నగరవాసులను అందించింది. హోటల్ జీఆర్టీ గ్రాండ్‌లో నిర్వహించబడిన ఈ ఫుడ్ ఫెస్టివల్ లో పెద్ద సంఖ్యలో అతిథులు పాల్గొన్నారు. అసలైన గుజరాతీ వంటకాల వేదిక ఈ ఫుడ్ ఫెస్టివల్ ను గుజరాతీ ఆహార సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. మినీ హండ్వో, పత్రా, ఖండ్వీ, ఢోక్లా, ఖమన్, పుల్లాడి, బటాటా వాడా, మెథినా గోటాతో సహా పలు సాంప్రదాయ గుజరాతీ స్నాక్స్ అతిథులు ఆస్వాదించారు. కోబిజ్ నో సంభారో, పుల్కా రోటీ, బజ్రీ నో రోట్లో, సెవ్ తామేతను షాక్, లసానియా బటాకా, రింగన్ నో ఓలో, వాల్, మాగ్ నీ లచ్కో, భట్, భరేలీ డుంగలీ ను షాక్, గుజరాతీ కఢీ, రాజ్మాడీ కఢ, ఛట్, వాఘర్లో రోట్లో, కచుంబార్, పాపడ్, మసాలా ఛష్, అథాను వంటి నోరూరించే వంటకాల్లో అతిథులు మునిగిపోయారు. చుర్మా నా లడు, లాప్సి, అంగూరి బాసుడి, రాజ్ భోగ్ మాథో, దుధి నో హల్వో, సుఖ్డి వంటి రుచికరమైన సాంప్రదాయ గుజరాతీ డెజర్ట్ లను సైతం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గుజరాతీ సమాజ్ కు చెందిన పియూష్ దేశాయ్, మురళ్ దవే, రాహుల్ పరేఖ్, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డాక్టర్ తరుణ్ కాకాని, టిటిఏఏ అమరావతి విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ చిట్టూరి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి

నూతన కార్యవర్గంతో ప్రమాణ చేయిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశ ఆర్థిక పురోగతిలో ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, ట్యాక్స్ అడ్వొకేట్స్, ఛార్టర్డ్ ఎకౌంటెంట్‌లో పాత్ర ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి అన్నారు. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ (సదరన్ జోన్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి జస్టిస్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – ప్రతి ప్రాక్టీషనర్ నిబద్ధతతో తమ వత్తిని నిర్వహిస్తూ వ్యాపార వర్గాలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యాపారస్తుల సమస్యలను తగురీతిలో పరిష్కరించాలని కోరారు. వ్యాపారవర్గాల సమస్యలను పరిష్కరించటమే కాకుండా వారు నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ రామరాజు శ్రీనివాసరావు, న్యాయవాది డా.ఎమ్మీకే మూర్తి ప్రముఖ న్యాయవాది, వాణిజ్య పన్నుల శాఖ పూర్వ జాయింట్ కమిషనర్ పి.వి.సుబ్బారావు, హైకోర్టు న్యాయవాది ఎం.వి.జె.కె. కుమార్ మాట్లాడుతూ–సౌత్‌జోన్‌కు మాట్లాడారు. బాధ్యతలు చేపట్టిన వారు, జోన్ లోని సమస్యల్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రాక్టీషనర్లు చట్టం పట్ల అవగాహన కలిగించేందుకు సెమినార్లు నిర్వహించాలని కోరారు. కార్యదర్శిగా ప్రమాణం చేసిన చక్ర రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి నుండి 600లకు పైగా సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జరిగిన రామరాజు లక్ష్మీ శ్రీనివాస్ వీణ కచేరి సభికుల్ని విశేషంగా అలరించింది.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపునకు బాలోత్సవాలు

మాట్లాడుతున్న రామరాజు

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులలో సజనాత్మక ఆలోచనలు పెంచటమే కాకుండా వారి అభిరుచులు, ఆసక్తులు, జ్ఞానతృష్ణను పెంపొందించటం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బాలోత్సవాలు నిర్వహిస్తున్నామని అమరావతి బాలోత్సవం అధ్యక్షుడు రామరాజు తెలిపారు. ఫిబ్రవరిలో నిర్వహించనున్న తిరువూరు బాలోత్సవం 2వ పిల్లల పండుగ సన్నాహక సమావేశం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రామరాజు మాట్లాడుతూ తిరువూరులో వరుసగా 2వసారి నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. తిరువూరు బాలోత్సవం ప్రధానకార్యదర్శి ఎం.హరికృష్ణ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం నిర్వహించిన బాలోత్సవంలో 40 పాఠశాలల నుండి 1500 మంది విద్యార్థులు 20 అంశాలలో పాల్గొన్నారన్నారు. ఆస్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా బాలోత్సవాన్ని నిర్వహించాలని కమిటీ అభిప్రాయ పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు ఎల్.గంగాధర్, డి.అపర్ణ, కె.పాపారావు, గుళ్లపల్లి వెంకటరత్నం, భరత కుమారి, తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంక్రాంతి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిట్టూరి హైస్కూల్ వార్షికోత్సవం

వేడుకలు ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పాఠ్యపుస్తకాల్లోని అంశాలను వైజ్ఞానిక, వాస్తవిక దృక్పథంతో పరిశీలించాలని, అప్పుడే నేర్చుకున్న విద్యకు సార్థకత లభిస్తుందని ఇస్రో శాస్త్రవేత్త సి.వి.ఎస్.ఎస్. సౌమిత్ర అన్నారు. చిట్టూరి హైస్కూల్ ఐదో వార్షికోత్సవం శనివారం పాఠశాల ఆవరణలో వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సౌమిత్ర మాట్లాడుతూ చదువంటే కేవలం అక్షరాలు నేర్చుకోవటం కాదని, పాఠాల్లోని అంతరార్థాన్ని తెలుసుకుని, దాన్ని ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎ. సుధారాణి వార్షిక నివేదిక సమర్పించారు. పాఠశాల సెక్రటరీ డాక్టర్ సామ మణికంఠ మాట్లాడుతూ విద్య, క్రీడలు, వ్యక్తిత్వ నైపుణ్యాల అభివృద్ధి తమ పాఠశాల విద్యాప్రణాళికలో భాగం చేసినట్లు చెప్పారు. ఎస్.కె.పి.వి.వి హిందూ హై స్కూల్స్ కమిటీ ట్రెజరర్ గోళ్ళ బాబా విజయ్ కుమార్, పాఠశాల విద్యావిషయక సలహాదారు కావూరి ఓంకార నరసింహం కూడా సభలో పాల్గొన్నారు. వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మున్సిపల్ కమిషనర్ జయరాం బదిలీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరాం విశాఖ పట్నం మహా నగర పాలక సంస్థకు బదిలీ అయ్యారు. నంది గామ నూతన కమిషనర్‌గా నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ రామమోహనరావు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 92 మంది మున్సిపల్ కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. దీనిలో భాగంగానే నందిగామ మున్సిపల్ కమిషనర్ బదిలీ అయ్యారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ బాయ్స్ అండ్ గర్ల్స్ హైస్కూల్ 1995 – 96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం ఏ కాలనీలోని ఎన్‌విసిటి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నారు. కొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ బాయ్స్ అండ్ గర్ల్స్ హైస్కూల్లోని ఉపాధ్యాయినులను ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించనున్నారు.

రాజారావును అభినందిస్తున్న దృశ్యం

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బొగ్గవరపు

ప్రజాశక్తి - వత్సవాయి : ఆర్యవైశ్య సంఘం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడిగా బొగ్గవరపు వెంకట రాజారావును నియమించారు. శనివారం నిర్వహించిన మహాసభలో సంఘం రాష్ట్ర నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరిపంటల పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం అక్కపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పద్మ కాండం తొలుచు పురుగు ఆశించిన దాళ్వా వరి పొలాలను శనివారం పరిశీలించారు. పసుపు గోధుమ వర్ణంలో ఉన్న రెక్కల పురుగులు ఆకు కొనలపై ఉదయపు వేళలో కనిపించినట్లయితే కాండం తొలుచు పురుగుగా గుర్తించాలని రైతులకు ఆమె సూచించారు. గుడ్ల సముదాయం ఆకులపైన, కాండం పైన కనిపిస్తాయన్నారు. ఈ పురుగులు కాండం లోనికి ప్రవేశించి గుజ్జుని తినటం వల్ల మొవ్వు ఎండిపో తుందని, ఎండిన మొవ్వులు సులువుగా ఊడి వస్తాయన్నారు.

పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని రామన్నపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు రూ.12 వేలు విలువైన బీరువా, టేబుల్ వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు పి.వెంకటస్వామి శనివారం తెలిపారు. కాకర్ల గ్రామా నికి చెందిన సగ్గుర్తి రంగయ్య, మంగతాయమ్మ జ్ఞాపకార్థంగా అల్లుడు, కూతురు డి.రత్నాకరరావు, సత్యవతి వీటిని వితరణ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రయాద్, ఎస్.శామ్యూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు ఎం. నాగరాజు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణంతో ఆదాయం

- ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి ఉయ్యూరు : సంస్కరణలు, మారిన ప్రభుత్వ విధానాలు తదితర కారణాల వల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయ మార్గాలు తగ్గి వీటి మనుగడ ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో నిరుపయోగంగా ఉన్న మార్కెట్ కమిటీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్, షాపులు నిర్మాణం ద్వారా కొంతమేర అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు వీలు కలుగుతుందని ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు అన్నారు. మా ర్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కాటూరు రోడ్డును ఆనుకుని ఉన్న స్థలంలో రూ. 81లక్షలతో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ గదుల నిర్మాణాన్ని శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతులు పం డించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఏర్పాటుచేసిన మార్కెట్ కమిటీ లు కాలమాన పరిస్థితుల్లో ఆదాయంతగ్గి ఖర్చులు పెరిగి ఇబ్బందికర పరిస్థితులు ఎదు ర్కొంటున్నా యన్నారు. ఈనేపధ్యంలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించడం ద్వారా కొంత మేర అదనపు ఆదాయం సమకూర్చు కోవడమే కాక చిన్న, మధ్యతరగతి ప్రజల ఉపాధికి అవకాశం కల్పించవచ్చన్నారు.

పనులు పరిశీలిస్తున్న చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు

నేటి నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన డిస్కమ్‌ల వార్షిక ఆదాయం అవసరాలు, రిటైల్ ధరలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 29 నుంచి 31వ తేదీవరకు ఉదయం 10 గంటల 30 నిముషాల నుంచి బహిరంగ ప్రజాభి ప్రాయ సేకరణకు చేస్తున్నట్టు విద్యుత్శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు డి కష్ణనాయక్ శనివారం ఒప్రకటనలో తెలిపారు. ఉయ్యూరులోని కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయంలో జరిగే వీడియోకాన్ఫరెన్స్లో వినియోగదారులు, ప్రజలు పాల్గొన వచ్చని తెలి పారు.

డిగ్రీ కళాశాలలో మోడల్ అసెంబ్లీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మోడల్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బంటుమల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూరగం జగన్మోహన్రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్గా యు నాగలక్ష్మి, అధికార పార్టీ ప్రతినిధిగా డి శ్రీజ, ప్రతిపక్ష నేతగా పి అజయ్ కుమార్ తమ వంతు పాత్రలను చక్కగా నిర్వహించారు. సమకాలీన సమస్యల పట్ల ప్రజల అభిప్రాయాలను, ప్రజల అధికారపక్షం దష్టికి తీసుకువచ్చే నేపథ్యంలో ప్రతిపక్షం సమర్థవంతంగా పాత్ర పోషించింది. అలాగే అధికార పక్షంలో రెవెన్యూ, వ్యవసాయ, శిశు, సంక్షేమ రోడ్లు భవనాలు ఆరోగ్య పరిశ్రమలు ఐటీ శాఖ అధిపతులుగా ఆయా విద్యార్థులు ప్రతిపక్షాల విమర్శలకు సమాధానాలు అందిస్తూనే జరుగుతున్న అభివద్ధిని తెలియజేశారు. విద్యార్థులకు ప్రజాస్వామ్యం పట్ల శాసనసభ కార్యక్రమాల నిర్వహణ పట్ల అవగాహన నమ్మకం, గౌరవం పెంపొందే విధంగా ఈ మోడల్ అసెంబ్లీని నిర్వహించిన రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే రవితేజను ప్రిన్సిపాల్ అధ్యాపకులు సిబ్బంది ప్రశంసించారు.

సచివాలయం, ఆర్‌బికె కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి మోపిదేవి : గ్రామాల అభివద్ధి నిజమైన అభివద్ధి అనే విధానంలో ప్రతి గ్రామ సమగ్ర అభివద్ధికి సీఎం జగన్ కషి చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి (శివారు) అడపావారిపాలెంలో నూతన గ్రామ సచివా లయం, రైతు భరోసా కేంద్రం భవనాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉత్తర చిరువోలు లంకలో పీఏసీఎస్ గోడౌన్ ప్రారంభించారు. అభివద్ధి లేదనే విమర్శలు చేసే ప్రతిపక్షాలు గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి చూడాలని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ను నమ్మకోంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర ప్రజలు కూడా రోడ్డ నపడటం ఖాయమని సింహాద్రి రమేష్ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీ కి మరల పట్టం కట్టడం ఖాయమని అన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైన ,వైసీపీ నాయకులు పై ప్రతిపక్ష పార్టీలు నాయకులు చేస్తున్న విమర్శలు ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఈ సందర్భంగా తిప్పి కొట్టారు పెదకళ్ళేపల్లి పిఏసిఎస్ చైర్పర్సన్ లక్ష్మీ తులసి స్థానిక వైసీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోదూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి సూచనలతో కోడూరులోని శ్రీ వెంకట రామకష్ణ థియేటర్ ప్రాంగణంలో శనివారం ఉదయం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మచిలీపట్నం వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని కోడూరు మండలంలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన వారిలో ఒకరైన అన్నం యోగానంద్ ప్రారంభించారు. మచిలీపట్నం బ్లడ్ బ్యాంక్ వైద్యులు రాజశేఖర్ పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరానికి 73 మంది దివిసీమ యువత పాల్గొని రక్తదానం చేశారు అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా కోడూరు మండలం గీత పారాయణ సంఘం, విశ్వహిందూ పరిషత్ సభ్యులు విదేశాల్లో ఉండి కూడా పూతబోయిన అయ్యప్ప స్వామి తన లెజెండ్స్ టీమ్ సభ్యుల చేత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీం సభ్యులకు అభినందనలు తెలియజేసి వారిని ఘనంగా సత్కరించారు.లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బడే నాని, బండే జయ కిషోర్, మచిలీపట్నం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది దుర్గ భవాని, బాలరాజు, సాయి, ఎస్ కే రహన్ తుల్లా పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన సిఐ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ లను నందిగామ రూరల్ సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి. చంద్రశేఖర్ శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ మాట్లాడుతూ నందిగామ రూరల్ పరిధిలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని సూచించారు.

5వ రోజుకు సెర్ప్ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు కలక్టరేట్ ధర్నా చౌక్‌లో జిల్లా సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 5వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లైన పే స్కేల్, రెగ్యులరైజేషన్ పై గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం దష్టికి తీసుకు వస్తున్నప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న నవరత్నాలులో భాగంగా వై ఎస్ ఆర్ ఆసరా. వై ఎస్ ఆర్ చేయూత, నాడు నేడు, సున్నా వడ్డీ, జగనన్న తోడు, జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణము, పేదలకు సుస్థిర జీవనోపాదులు పెంపుదల వంటి సంక్షేమ పథకాలు అమలులో తామంతా ముఖ్య పాత్రను పోషిస్తున్నామని కాబట్టి తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జిల్లా జేఏసీ నాయకులు సి హెచ్. తిరుపతయ్య , వై. రాజా గోవింద్ , డి. శ్రీనివాస్, యం. నాగమల్లేశ్వరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

లోకేష్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్. విమానాశ్రయం నుంచి రోడ్ మార్గాన ఉండవల్లిలో తన నివాసానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మనీలాండ్రింగ్ పై తన మీద సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ జగన్ లాగా ఉండరన్నారు. మనీ లాండ్రింగ్, వైట్ కాలర్ కుంభకోణాలు అన్ని జగన్‌కే తెలుసునని తెలిపారు.

వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన పుప్పాల గణేష్కు 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గణేశ్ తనయుడుకి హృదయ సంబంధిత వ్యాధి కారణంగా శస్త్రచికిత్స జరిగిందని అన్నారు. పోతేపల్లి జనసైనికుల సహకారంతో సహాయం అందించామన్నారు. పోతేపల్లి జనసైనికులు స్ఫూర్తి మరువలేనిదని తమ కష్టంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ ఇప్పటివరకు 3 లక్షల 50 వేల రూపాయలు ఒక్క పోతేపల్లి గ్రామంలో ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించడానికి వారి వంతు చేయూతనిచ్చారని, తన వంతు సహకారం అందించానని రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, పోతేపల్లి టిడిపి జనసేన నాయకులు బండిశివ, వేముల వెంకటేశ్వరరావు, చలమలశెట్టి శ్రీరంగం తోట రాజేష్, పవన్, వీరబాబు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న బండి రామకృష్ణ

30న సర్పంచుల రిలే దీక్ష

వసంత కుమార్ను సత్కరిస్తున్న రాజేంద్రప్రసాద్, తదితరులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : డిమాండ్ల పరిష్కారం కోసం మంగళగిరిలో ఇటీవల నిర్వహించిన సర్పంచుల సమర శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయడంలో ముఖ్య భూమిక వహించిన ఉమ్మడి కష్ణా జిల్లా సంఘం అధ్యక్షుడు, ఆకునూరు సర్పంచ్ గోలి వసంతకుమార్‌ను పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, సర్పం చుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీముత్యాలరావు ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శనివారం ఆకునూరులో విలేకరు లతో వసంతకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయతీల ఖాతాల్లో రూపాయి కూడా లేకుండా చేసిందని, దీంతో గ్రామాల్లో ఏవిధమైన అభివద్ధి పనులేకాక, కనీసం మౌళిక వసతులు కల్పించలేకపో తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష డిమాండ్ల సాధనకు, పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన, ఉద్యమం, కార్యాచరణలో భాగంగా ఈనెల 30న మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా కేంద్రం మచిలీపట్నంలో సర్పంచ్ల రిలే నిరాహారదీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు.

ఎంబివికె ఆధ్వర్యాన 5 నుండి టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఐదో తేదీ ఉదయం 10 గంటల నుండి టైలరింగ్, బ్యుటీషియన్ శిక్షణ కొత్త బ్యాచ్లు ప్రారంభమవుతాయని ఎంబివికె టైలరింగ్ విభాగం ఇన్చార్జి పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబివికె ఆధ్వర్యాన మహిళల సాధికారత సాధనకు అనేక రూపాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బ్యుటీషియన్, టైలరింగ్, ఎంబ్రాయిడరీల్లో అనేక బ్యాచ్లుగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు తెలిపారు. టైలరింగ్ కొత్త బ్యాచ్‌లకు శిక్షణ ప్రతి రోజూ మధ్యాహ్నం 1 నుండి 4 గంటల వరకు, బ్యుటీషియన్ కొత్త బ్యాచ్‌కు ఉదయం 10 నుండి 1 గంట వరకు జరుగుతాయని తెలిపారు. ఆసక్తిగల వారు ఫిబ్రవరి 4వ తేదీలోగా గవర్నరుపేట రాఘవయ్య పార్కు వద్ద గల మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం కార్యాలయంలోగానీ, 0866 2578044, 9490098021 ఫోన్ నెంబర్లలోగానీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

జనహిత వేదిక నేత నాగభూషణం వర్ధంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ దళిత నాయకులు, జనహిత వేదిక వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు, లయోలా కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిగురుపల్లి నాగభూషణం ద్వితీయ వర్ధంతి సభ శనివారం జరిగింది. జనహిత వేదిక ఆధ్వర్యాన లయోలా కళాశాల సమీపంలోని యలమంచిలి కాంప్లెక్స్‌లో వేదిక అధ్యక్షులు యు.ఎ.నేతాజీ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా నాగభూషణం చిత్రపటానికి వేదిక కోశాధికారి దశరథరామయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి నాగభూషణం కుమారుడు రిటైర్డ్ డిటిసి సిహెచ్.ప్రతాప్ పూలమాలవేశారు. ఈసభలో రిటైర్ట్ ప్రిన్సిపాల్ డి.కోటేశ్వరరావు, ఎస్.కృష్ణ, పున్నయ్య, పి.సాంబశివరావు, ముక్కపాటి వెంకట నారాయణ, పి.వెంకటేశ్వరరావు, చింతా వెంకటేశ్వర్లు, జి.బాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యదర్శి కె.ఆదిశేషారావు వందన సమర్పణ చేశారు.

నగరంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి
టాక్స్‌పేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం రెడ్ సర్కిల్‌లోని బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో అనేక

ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడిందన్నారు. రాజీవ్ నగర్, వైయస్ఆర్ కాలనీ, గుణదల లాంటి శివారు ప్రాంతాలతోపాటు నగరం నడి బొడ్డున ఉన్న సీతారాంపురం లాంటి ప్రాంతాల్లోనూ నీటి కొరత తలెత్తిందన్నారు. గత 15 రోజులుగా ఈ సమస్య నెలకొందన్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సమస్యను విఎంసి అధికారులు పరిష్కరించకపోవడంతో ప్రజలు పలు ప్రాంతాల్లో ఆందోళనలకు దిగుతున్నారని తెలిపారు. మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోయేషన్ నగర అధ్యక్షులు వి.సాంబిరెడ్డి, ట్రెజరర్ వి.సుందర రామరాజు పాల్గొన్నారు.

టిడిపి నేతల పర్యటన

ప్రజాశక్తి - కంచికచర్ల : వచ్చే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి వైసిపిని గద్దెదించాలని టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు.

కంచికచర్ల మండలం కొత్తపేట, గని ఆత్కూరు, చెవిటికల్లు, మున్నలూరు, కునికినపాడు గ్రామాల్లో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి శనివారం రాత్రి పర్యటించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చిన్ని పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కోగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి హత్య

ప్రజాశక్తి - విజయవాడ : మండలంలోని వెంగనాయకుని పాలెం గ్రామంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన ముళ్లగిరి చిన్న వెంకటేశ్వర్లు (55) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఆయన భార్య 20 ఏళ్ల క్రితం మతి చెందింది. వీరికి కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెకు వివాహం చేసి అత్తారింటికి పంపాడు. ఇద్దరు కుమారులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అయితే పెద్ద కుమారుడు గత కొంతకాలంగా మానసికంగా ఇబ్బంది పడుతూ ఇంటికి దూరంగా వారి దగ్గర బంధువైన పిన్ని వద్ద ఉంటున్నాడు చిన్న కుమారుడుతో కలిసి గ్రామంలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి భోజనం ముగిసిన తర్వాత చిన్న కొడుకు నవీన్ గ్రామంలోని బంధువు మేనమామ ఇంటికి వెళ్లి పడుకున్నాడు. శనివారం ఇంటికి వచ్చి పడుకొని ఉన్న తండ్రిని లేపగా, తలపై బలమైన గాయాలతో అప్పటికే మరణించి ఉన్నాడు. వెంటనే చిన్న కుమారుడు నవీన్ పెనుగంచిప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు.

అంగన్వాడీలకు ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 43 రోజుల పాటు పోరాడి ప్రభుత్వ మెడలు వంచి విజయం సాధించిన అంగన్వాడీలకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శులు చిలకలపూడి కళాధర్, ఎన్.ఎమ్.కె.ప్రసాద్, ఉపాధ్యక్షుడు, షేక్ రహీముద్దీన్ ఒక పత్రికా ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఇది రాజీలేని పోరాటం చేసి సాధించిన విజయమని పేర్కొన్నారు. ఎంతటి మొండి ప్రభుత్వాన్నైనా మెడలు వంచి తమ హక్కులను సాధించుకుంటామని చాటిచెప్పిన ఈ పోరాటం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని తెలిపారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా తగ్గకుండా, బెదరకుండా ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడారని కొనియాడారు. భవిష్యత్తులోనూ తమ హక్కుల కోసం, సంక్షేమం కోసం చేసే కార్మికులందరూ ఇదే చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

IN THE COURT OF MACT - XVI ADJ-NANDIGAMA
MVOP 58/2023

చేకు కోటేశ్వరి మరియు ఇతరులు ... పిటీషనర్లు
అండ్
కాంద్రకొండ రామ్‌కుమార్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్
టు
కొండా వెంకటేశ్వరరావు, తండ్రి సుబ్బారావు AP39 UG 0907 ఆటో యజమాని, సిఎస్ఐ చర్చి దగ్గర, కవులూరు మెయిన్‌రోడ్డు, జి.కొండూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా. - 521 228. ... రెస్పాండెంట్-2

పై కేసులో మీరు రెస్పాండెంట్/ ప్రతివాది నెం.2గా వున్నారు. సదరు కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ మీకు చేరుటలేదు. కావున శ్రీ కోర్టువారు మీకు పత్రికాముఖంగా సమన్లు జారీ చేసి ది. 19-2-2024న ఉదయం 10-30 గం.లకు మీరు ప్రత్యక్షంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ పై కోర్టులో హాజరు కావలసినదిగా వాయిదా వేసినారు. లేనిపక్షంలో మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
ది.27-1-2024

టి.ఉమామహేశ్వరరావు,
పిటీషనర్ల తరపు న్యాయవాది,
విజయవాడ.
సెల్ : 98490 58922.

ప్రకటన

నా క్లయింటు అయిన దేవినేని చంద్రశేఖర్‌రావు తండ్రి : లేటు శ్రీమన్నారాయణ, డోర్ నెం. 6-3-603/జి/102, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్. సెల్ : 9908141369, వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ది. 28-11-2023వ తేదీన తమ తల్లిగారైన దేవినేని సీతమ్మగారి పేరుతో కంచికచర్ల రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 3380/2007ను నా మోటార్ సైకిల్ నెం. ఎపి16 సిఆర్ 2365 కవరులో పెట్టి కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు ఆఫీసులోకి వెళ్లి దఖలు దస్తావేజు రిజిష్టరు చేయించుకొని వచ్చు సరికి సదరు కవరులో పెట్టిన ఒరిజినల్ దస్తావేజు కనిపించలేదు. తదుపరి చుట్టుపక్కల వెతికినను కనపడలేదు. పై నెంబరులో నా తల్లిగారి పేరుతో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల నాకుగాని, నా క్లయింటుకు గాని అందేయవలసినదిగా తెలియజేయటమైనది. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు దస్తావేజుతో ఎవరికైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

విజయవాడ.
ది.27-1-2024

Md.Khaleelullah,
Advocate,
D.No. SF-2, 2nd Floor,
Keerthi Apartments,
Pitchaiah Street, Labbipet,
Vijayawada-10.

పనులు చేశాం...బిల్లులు రాలేదు...

(మొదటి పేజీ తరువాయి)

స్నాక్స్ అందిస్తామన్నారు. తొలుత నిర్వహించిన జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమీక్షలో పెదపారుపూడి ఎంపిపి మాట్లాడుతూ జలకళ పథకం కింద మండలంలో వైసిపి కార్యకర్తలు వేసిన పది నుండి 15 వరకు బోర్లు ఉపయోగపడలేదని, ఇప్పుడు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెనుగంచిప్రోలు ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరగా పూర్తి చేయండి, వారం వారం బిల్లులు చెల్లిస్తామన్న అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలాయన్నారు. భవన నిర్మాణాలు పూర్తి చేసి నాలుగు నెలలైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. ఏలూరు జిల్లా ముసునూరు జడ్‌పిటిసి మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ మెరక పనులు చేసి ఏడాది దాటినా ఇంతవరకు బిల్లులు మంజూరు కాలేదన్నారు. కష్ణాజిల్లా గూడూరు జడ్‌పిటిసి వేమూరి సురేష్ మాట్లాడుతూ అప్పులు చేసి పనులు చేస్తున్నామని, బిల్లులు మాత్రం మంజూరు కావడంలేదని అన్నారు. గహ నిర్మాణ శాఖపై సమీక్షలో కత్తివెన్ను జడ్‌పిటిసి మైలా రత్నకుమారి మాట్లాడుతూ వ్యక్తిగత ఇల్లు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయోలేవో చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇన్చార్జి పీడీ జి.వి సూర్యనారాయణ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతులు వచ్చేవరకు ఆగాలని అన్నారు. అనంతరం వ్యవసాయం, జిల్లా పౌరసరఫరాల సంస్థపై జరిగిన సమీక్షపై ఘంటసాల జడ్‌పిటిసి మాట్లాడుతూ తమ మండలంలో 11 మిల్లులు ఉండగా, ఒక్క మిల్లుకు కూడా ధాన్యం జియో టాకింగ్ కావడం లేదన్నారు. దూర ప్రాంతాలకు జియో టాకింగ్ కావడం వల్ల రైతులు అదనంగా రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. అలాగే ధాన్యం రంగు మారిందని చెప్పి మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. గన్ని బ్యాగ్స్ కూడా రైతులకు అందుబాటులో లేవని స్థానిక ఎంఎల్ఎ దష్టికి పదిసార్లు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అందువల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మోపిదేవి జడ్‌పిటిసి మాట్లాడుతూ ధాన్యం వాహనాలకు ఇతర ప్రాంతాలకు జియో టాకింగ్ ఇవ్వటం వల్ల కిరాయి కిట్టుబాటు కావడం లేదన్నారు. సమీపంలో ఉన్న మిల్లులకు జియో ట్రైపింగ్ చేయాలని సూచించారు. పెదపారుపూడి ఎంపిపి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో ఎవరూ ధాన్యం కొనుగోలు చేయలేదని, స్థానిక ఎంఎల్ఎ మూడుసార్లు మిల్లర్లతో సమావేశం నిర్వహించినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మిల్లర్లంతా ఏకమై ధాన్యం బస్తా రూ.1100 లేదా రూ.1200లకు అడుగుతున్నారని, దోసపాడులో ఓ మిల్లు యజమాని అయితే రైతులను చాలాహీనంగా మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు ఎంపిపి మాట్లాడుతూ ఆర్‌బికెలు, మిల్లర్ల మధ్య ధర వ్యత్యాసం ఉంటోందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజా బాబు స్పందిస్తూ... జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతోందన్నారు. రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల ద్వారా సమీపంలో ఉన్న మిల్లులకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గోనె సంచులకు ఏలాంటి కొరత లేదన్నారు. 40వేల సంచులను ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఆర్‌బికెల్లో ఉన్న ప్రమాణాల అనుసరించి ధాన్యం ధరల నిర్ణయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే బయట ఎక్కువ ధర లభిస్తుంటే బయటనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డ వద్ద జాతీయ రహదారి పక్కన పూడిపోయిన మురికినీటి కాల్వను బాగు చేయించాలని కోరారు. మోపిదేవి పాత కరకట్ట పక్కన నివసిస్తున్న వారికి పొజిషన్ ధృవీకరణ పత్రాలు లేదా పట్టాలు ఇవ్వాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జడ్‌పి చైర్‌పర్సన్ హారిక సూచించారు. ఈసమావేశంలో కష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, కష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ నగర పాలక సంస్థ
షార్టు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యన్2-117179/2023 **తేది : 27-1-2023**

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అంబేద్కర్ పార్కు, కృష్ణలంక నందు గల క్యాంటీన్ షెడ్‌ను లీజుకు కేటాయించుటకు టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా నిర్వహించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షెడ్యూలు వివరములు

వ.నెం.	ప్రాంగణం పేరు	విస్తీర్ణం చ.అడుగులలో	ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ.	ధరావత్తు (ఇఎండి) రూ.	నెలసరి అద్దె రూ.	షెడ్యూలు ఖరీదు ఒక్కింటికి + జిఎస్‌టి @ 18% రూ.	లీజుకాల పరిమితి
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	కృష్ణలంకలో గల అంబేద్కర్ పార్కు నందలి క్యాంటీన్ షెడ్ (గ్రౌండ్‌ఫ్లోర్)	225	4,93,000/-	1,23,250/-	6,250/-	2,000/-+ 360/- = 2,360/-	3 సం॥లు

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాలావధి : ది.28-1-2024 నుండి 29-1-2024 వరకు (ఉదయం 11-00 గం.ల నుండి సాయంత్రం 3-00 గం.ల వరకు)
టెండరు దాఖలు చేయు సమయం : ది. 30-01-2024 ఉ॥ 11-00 గం.ల నుండి మ॥ 2-00 గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయం : ది. 30-01-2024 సా॥ 4-00 గం.లకు

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ ఆఫీసు నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక : టెండరు తేది, సమయం, ప్రదేశం మార్చుటకు టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు, నగరపాలక సంస్థ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- కమీషనరు తరపున

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని నిరసన

ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో తెదేపా కార్యాలయం, పార్టీ నాయకుల ఇళ్లు, వ్యక్తులపై వైసిపి భౌతిక దాడులను నిరసిస్తూ పార్టీ ఇంఛార్జి యార్ల గడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం గన్న వరంలో నిరసన దీక్ష చేపట్టారు. యార్లగడ్డ మాట్లాడుతూ.. ప్రశాంతమైన గన్నవరం నియోజకవర్గంలో అల్లర్లతో.. నిత్యం ఏదో అలజడిని వైకాపా సృష్టిస్తోందని అన్నారు. గత ఐదేళ్లుగా స్థానిక ఎమ్మెల్యే వంశీమోహన్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులపై దాడులకు తెగబడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. రంగ బాబుపై దాడి చేసిన నిందితు లను అరెస్టు చేయడంలో పోలీసులు మేనమేషాలు లెక్కించడాన్ని తప్పుపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు దాడులను ప్రోత్సహిస్తున్నారని జనసేన నేత చలమలశెట్టి రమేష్ ఆరోపించారు. అన్ని ఆధారాలు ఇచ్చినా కనీస చర్యలు చేపట్టడంలో పోలీసులు విఫలమయ్యారని తెలిపారు. సత్వరమే పోలీసులు కాసరనేని రంగబాబు, ఇతర నాయకులపై చేసిన దాడుల నిందితులను పట్టుకోవా లన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, జాస్తి వెంకటేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కే. సుధీర్, జాస్తి ఫణి శేఖర్, జాస్తి శ్రీధర్‌రావు, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

బీసీ సదస్సులో మాట్లాడుతున్న బుద్ధ ప్రసాద్

అధికార దుర్వినియోగంతో రాష్ట్రం సర్వనాశనం : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికార దుర్వినియోగం చేయడం ద్వారా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ ఎంపీ టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. శనివారం అవనిగడ్డ ఏడవ వార్డులోని రామాలయం వద్ద అవనిగడ్డ నియోజకవర్గం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వైసిపి నేతలు రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని, అభివద్ధి కూడా లేకపోవడంతో పాటు అందిన కాడికి రాష్ట్రాన్ని దోచుకు తిన్నారన్నారు. మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రజలందరికీ ఒకే రూల్ ఉన్నప్పటికీ ప్రతిపక్షానికి ఒక రూల్, అధికార పక్షాలని ఒక రూల్ అమలు చేస్తున్నారని విమర్శించారు. అవనిగడ్డ బీసీ నాయకులు లుక్కా వెంకట పిచ్చయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గురుమూర్తి, బచ్చుల బోసు బాబు, నారాయణ ప్రసాద్, బత్తిన ప్రసాద్, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి నారే పాలెం, ప్రసాద్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, మోపిదేవి మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి పాల్గొన్నారు

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

గుడివాడలో...


కంకిపాడులో..

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇంన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం స్థానిక 13వ వార్డులోని బాపూజీనగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ),జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లు ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు, ఎస్సీసెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, వాణిజ్య విబాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్,పట్టణా, రూరల్ మండల అద్యక్షులు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు.

అర్థిక సహాయం అందజేత : అర్థిక ఇబ్బందులతో ఉన్న పేద కుటుంబానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, బృందం సభ్యులు కె.తులసీబాబు శనివారం అర్థిక సహాయం అందజేశారు. స్థానిక 11వ వార్డులోని పిన్నిశెట్టి చలపతిరావు కుటుంబానికి వెనిగండ్ల రాము నేతృత్వంలో అర్థిక సహాయాన్ని అందజేశారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దాలి సాయిబాబు, తుమ్మలపల్లి హరికష్ణల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని కంకి పాడులో నిర్వహించారు. ఈసందర్భంగా వారు కరపత్రాలు పంపిణీ చేసి టిడిపి చేయబోయే కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండ నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు ,అన్నవరపు శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు రావడంపట్ల అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జి ప్రభాత్ కిరణ్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఆయనకు శుక్రవారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాత్ కిరణను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

లక్ష్మికి నివాళి

కనపర్తి లక్ష్మికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: గుడివాడ ప్రజాశక్తి విలేఖరి కనపర్తి సురేష్ మాతృమూర్తి లక్ష్మి మృతికి సిపిఎం నాయకులు ఘన నివాళులు అర్పించారు. గుడివాడ మండలం బిళ్ల పాడులో సురేష్ మాతృ మూర్తి కనపర్తి లక్ష్మి అంత్యక్రియలు శనివారం జరిగాయి. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం తరపున సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పి.రజని, ప్రజాశక్తి గుడివాడ డివిజన్ ఇన్‌ఛార్జి టిజి ప్రకాశ్, గుడివాడ రూరల్ విలేఖరి మోహన్‌బాబు, పలువురు మీడియా మిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లారీ మీదపడి వ్యక్తి మృతి

- మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న మంత్రి

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పోరంకి హైస్కూల్ ఎదు రుగా ఉన్న యాద వల బజారు రోడ్డులో రోడ్డు నిర్మాణానికి ఈనెల 26వ తేదీ తెల్లవారు జామున మెటీరి యల్ తీసుకొస్తున్న టిప్పర్ లారీ ఇళ్ల పక్కనే నిద్రిస్తున్న మేడిశెట్టి శంకర్ (48)పై పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అతనికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మం కాంట్రాక్టర్ 10.లక్షల రూపాయలు, అలాగే జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణం, అలాగే ప్రభుత్వంతో మాట్లాడి కొంత డబ్బులు సాయం చేసేటట్టు మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మట్టి ఖర్చులకి రూ.50,000 వేలు ఇచ్చారు. మృతుడి కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు అనుములు ప్రభాకర్‌రావు, పెనమలూరు మండలం సిపిఎం కార్యదర్శి ఉప్పాడత్రిమూర్తులు, పెనమలూరు మండల ఐద్వా మహిళా కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యనమల సరళ, తాడిగడప సిపిఎం కార్యదర్శి పుసులూరి లక్ష్మీనారాయ,. పెనమలూరు మండల డివైఎఫ్ఐ యువజన సంఘం కార్యదర్శి విసం సోమశేఖర్, తాడిగ డప పట్టణ సిఐటియు నాయకులు సిహెచ్ రాంబాబు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని నిరసన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో దేవినేని వెంకటరమణ కాలనీలో ఉన్న 73 /1 సర్వే నంబర్లు ఐదు సెంట్లు ఖాళీ స్థలంలో అధికార పార్టీ చెందిన నాయకుడు అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని అంబారుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరాస్వామన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అధికార పార్టీ నాయకుడు అక్రమంగా నిర్మాణం చేస్తుంటే రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టుగా,నిమ్మకు నీరెత్తినట్లు గా, వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.సంబంధిత విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ని గ్రామస్తులు అక్రమంగా కట్టడంపై అడగగా ప్రభుత్వ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చాను అనీ చెబుతున్నారని ఇది చాలా దారుణమని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని గ్రామస్తులతో కలిసి వీరాస్వామి డిమాండ్ చేశారు. అంబారూపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఐలపోగు ప్రశాంత్, యూనిట్ ఇన్చార్జి మంచాల మాధవ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుండు వాసు, బూత్ కన్వీనర్ ఐలపోగు విజయ్, బూత్ కన్వీనర్ పావులూరి వేణు ,వాసిరెడ్డి, రాంబాబు, అంబారుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న మంత్రి జోగి రమేష్

చెక్కు అందిస్తున్న పేర్ని కిట్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి, వైయస్సార్ ఆసరా పథకం నాలుగో విడత నమూనా చెక్కులు పంపిణీ జేశారు. కాటూరు, ముదునూరు, బోళ్లపాడు, కలవపాముల, కడవకొల్లు, సాయి పురం గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన ఈ సమావేశంలో ఈ 6 గ్రామాలకు సంబంధించి 437 గ్రూపులకు చెందిన 4281 మంది సభ్యులకు 3.23 కోట్ల రూపాయల నమూనా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో 28 రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా, మహిళ స్వయం సహాయ సంఘాలకు రుణమాఫీ డబ్బులు వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. తొలుత మంత్రి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఉయ్యూరు మండల ఎంపిపి చీలి కల్పన, చెరకు అభివద్ధి మండలి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ కొండలరావు పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్లో తోలిన ధాన్యం ఆన్లైన్ చేయించండి : ఆఫ్లైన్లో తోలిన ధాన్యం ఆన్లైన్ చేయించి ఆదుకోవాలని రైతులు మంత్రి జోగి ర మేశ్‌కు మొరపెట్టుకున్నారు. ఆఫ్లైన్లో తోలిన ధాన్యం ఆన్లైన్ చేయడం లేదని, ఉన్న ధాన్యం అమ్ముకునేందుకు రైతు భరోసా కేంద్రాల చు ట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న పట్టించుకున్న వారులేరని వాపోయారు. అధికారులను అక్కడకు పిలిపించిన మంత్రి ఈవిషయమై ఆరా తీసి రై తుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి జగన్ పేదల పక్షపాతి : కిట్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేదల పక్షపాతి అని, ప్రజల సొమ్ము తిరిగి ప్రజల వద్దకే వివిధ పథకాల రూపంలో చేరుతుందని మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కష్ణమూర్తి (కిట్టు) చెప్పారు. శనివారం మచిలీపట్నం మార్కెట్ యార్డ్ లో నియోజకవర్గ స్థాయిలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు నాలుగో విడతగా నగదుని జమ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివక్షకు, లంచాలకు తావులేకుండా రాష్ట్రంలో ప్రతి పథకం పక్కాగా అమలవుతోందన్నారు. ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంతో సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటుచేసుకున్న మహిళలు గతంలో ఈ విధంగా ఎందుకు లబ్ది పొందలేకపోయారో విజ్ఞతతో యోచించాలన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి , శీలం భారతి, ముడా ఛైర్ పర్సన్ బొర్రా నాగ దుర్గాభవాని, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మాజీ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, బొర్రా విఠల పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్లలో బూడిద చేరకుండా చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటి కాలుష్యంపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఎన్‌టిటిపిఎస్ సిఇకి శనివారం వినతిపత్రం అందజేశారు. టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు కొండపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పది రోజులుగా కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు సైతం తాగునీటికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. కొండపల్లి మున్సిపాలిటీ పంప్ హౌస్ ద్వారా ఫిల్టర్ అయ్యే తాగునీటిలో బూడిద వచ్చి ఫిల్టర్ బెడ్లపై చేరటం వల్ల ఫిల్టర్ అవ్వక తాగునీరు అందించలేకపోతున్నారని, సమస్యని కప్పిపుచ్చి రెండు మూడు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేస్తున్న భయంకరమైన వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణం అవుతున్నాయని సిఇ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కొంతమంది అధికార పార్టీ అండదండలతో బూడిదపై అక్రమార్జన చేసుకోవడానికి అధికారులతో కుమ్మక్కై రాత్రి సమయాలలో పైపుల క్లాంప్‌లు లూజ్ చేసి కాలవల్లోకి పారించి జెసిబి ద్వారా ఎత్తుకొని సొమ్ము చేసుకోవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విషయాలను కూలంకుషంగా వివరించినట్లు తెలిపారు. బూడిద తాగునీరు బెడ్లలో చేరడానికి కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన సిఇ సెక్యూరిటీ కాలనీ నుండి చన్నీల కాలువ వరకు ఉన్న సంపును పరిశీలించి బూడిదతో కలుషితమవ్వటానికి కారకులపై చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజా, చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, సీనియర్ నాయకులు చనుమోలు నారాయణరావు, రావి ఫణి, పులి దాసు పాల్గొన్నారు.

పటమటలో కాజు హౌస్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పటమట హైస్కూల్ రోడ్డు ఎదుట నూతనంగా ఏర్పాటుచేసిన కాజుహౌస్ స్టోర్‌ను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వీట్లు తయారీలో అగ్రగామిగా ఉన్న కాజు స్వీట్స్ మూడవ స్టోర్‌ను విజయవాడ నగరంలో ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. ఇక్కడ తొలిసారిగా వివాహాది శుభ కార్యాలకు ఆహ్వాన పత్రికలు అందించడతో పాటు వారిటో డ్రై ఫ్రూట్స్, స్వీట్లు కూడా అందించి కార్పొరేట్ ప్యాకింగ్ చేసే విధానం బాగుందని నిర్వాహకులను అభినందించారు. కాజు హౌస్ అధినేత మాజేటిసుహాస్ మాట్లాడుతూ ఒన్‌టౌన్‌లో కొన్నేళ్ల నుండి ఎంతో మందికి డ్రై ఫ్రూట్స్, కాజు స్వీట్లను అందించడంలో ఎంతో మంది అభిమానాన్ని పొందినట్లు తెలిపారు. కాజు స్వీట్స్, డ్రైఫ్రూట్స్ స్వీట్లు సుమారు 150 రకాలు ఉన్నాయని తెలిపారు. మొట్ట మొదటిసారిగా పెళ్లిళ్ళ, శుభ కార్యాలకు ఆహ్వాన పత్రికలతో పాటు స్వీట్లు ఇవ్వడం ఇటీవల కాలంలో ఎంత మంది పాటిస్తున్నారని అన్నారు. దానిని అనుగుణంగానే తాము ఆహ్వాన పత్రితో పాటు డ్రై ఫ్రూట్స్ స్వీట్లు, కాజు స్వీట్లును అందించే విధంగా కార్పొరేట్ ప్యాకింగ్‌తో ఆహ్వాన పత్రిక అందించే విధంగా ప్రత్యేకంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇప్పటికే డిల్లీ బెంగుళూరు, హైదరాబాద్‌లో కార్పొరేట్ ప్యాకింగ్ ఉందని ఇపుడు విజయవాడలో తొలిసారిగా తాము ప్రారంభించామన్నారు. కాజు హౌస్ అధినేతలు శ్రీనివాస్, సిద్దార్ధ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి. కుమ్మరిపాలెం ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు విద్యాధరపురంలోని కుమ్మరిపాలెం సెంటర్, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంబాల సెంటర్, గుప్తా సెంటర్, సాయిబాబా టెంపుల్ సెంటర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కార్యనిర్వాహక ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి. సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

రేపటి ఉద్యమాలకు దిక్సూచి

రాబోయే ఉద్యమాలకు అంగన్‌వాడీల ఉద్యమం స్ఫూర్తివంతంగా, ఆదర్శవంతంగా, దిక్సూచిగా నిలుస్తుందని చెప్పవచ్చు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని 1,400 సెంటర్లలోని 2,850 మంది, ఇదే స్థాయిలో కృష్ణాజిల్లాలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మిలిటెంట్ ఉద్యమాన్ని నడిపారు. హక్కులు, సదుపాయాలు, వసతులు ప్రభుత్వ దయాదాక్షిణ్యం వల్ల కాదని, పోరాటాల వల్లనే సాధ్యమవుతాయని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అంగన్‌వాడీలు తమ సత్తాను నిరూపించారు. అనేక వ్యయప్రయాసలు, కష్ట-నష్టాలకోర్చి ఉద్యమాన్ని నడిపారు. వారి అనుభవంలో నుంచే ఉద్యమం పుట్టింది. విజయం సాధించారు. అన్ని రంగాల ఉద్యోగ, కార్మికవర్గానికి అంగన్‌వాడీలు ఆదర్శవంతంగా నిలిచారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా అంగన్‌వాడీ వ్యవస్థ (ఐసిడిఎస్)కు నిధుల కొరత వెంటాడుతూ ఉంది. అంగన్‌వాడీలకు పని భారంతో పాటు చాలీచాలని వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో నాలుగున్నరేళ్ల నుంచి అనేక ఉద్యమాలు చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎటువంటి ఉలుకు-పలుకు లేని పరిస్థితుల్లో అనివార్యంగా రాష్ట్రంలోని లక్షా ఆరు వేల మంది అంగన్‌వాడీలు ఉద్యమ బాట పట్టక తప్పలేదు. ప్రభుత్వాలే అంగన్‌వాడీలను రోడ్డు పాలు చేసింది. చివరకు ప్రభుత్వం మెడలు వంచి వారి న్యాయమైన కోర్కెలను సాధించుకునేంత వరకు స్వతంత్రంగా వీరోచిత పోరాటం చేసి అందరితో శభాష్ అనిపించుకోగలిగారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మొండి ప్రభుత్వాలను సైతం దిగి వచ్చేలా అంగన్‌వాడీలు చేయగలిగారు. కనీస వేతనం 26 వేలు, గ్రాట్యూటీ, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడం తదితర 11 డిమాండ్లతో సమ్మెలోకి దిగిన అంగన్‌వాడీలు 42 రోజుల పాటు మిలిటెంట్ ఉద్యమం చేసి చివరకు 10 జీఓలను సాధించుకోగలిగారు. అటు ప్రభుత్వం, ఇటు అంగన్‌వాడీలకు ఆమోదయోగ్యమైన వేతనాన్ని జులై మాసంలో పెంచేలా రాతపూర్వకంగా

మినిట్స్ కాపీని ప్రభుత్వం నుంచి రాబట్టగలిగారు. నాలుగున్నరేళ్ల కాలంలో రెండు సార్లు చలో విజయవాడ పిలుపులివ్వడం, జిల్లాల స్థాయి నుంచి సెక్టార్ స్థాయి వరకు వివిధ స్థాయిల్లో ధర్నాలు, నిరసనలు, గేట్ మీటింగ్‌లు తదితర రూపాల్లో ఆందోళనలు నిర్వహించిన అనంతరం, ఎదురయిన అనుభవాల దృష్ట్యా, ఇక లాభం లేదని ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవాలని నిర్ణయించుకున్న అంగన్‌వాడీలు, సమ్మె విజయవంతం అయ్యేందుకు వారింతట వారే అన్ని రకాలుగా స్వతంత్రంగా అన్ని ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. అంగన్‌వాడీల నివాసాల నుంచి సమ్మె చేసే ధర్నా చౌక్ ప్రదేశానికి రాకపోకలు జరపడానికి ఈ 42 రోజుల పాటు ఒక్కొక్కరు వేలాది రూపాయలు వారి సొంత ఖర్చులు భరించారు. దీంతో పాటు సమ్మెకు కావాల్సిన ఏర్పాట్లు టెంట్లు దగ్గర నుంచి మైక్, ఇతర సరంజామ ఏర్పాటు చేసుకునే వరకూ కూడా వారే సొంతంగా సమకూర్చుకోగలిగారు. ఆయా యూనియన్లు, ఉద్యోగ, కార్మిక సంఘాలను, వామపక్షాలు, ఇతర రాజకీయపక్షాలను పిలిపించడం, వారి మద్దతు కూడగట్టడం వరకు కూడా అంగన్‌వాడీలు ఎంతో అనుభవంతో సమ్మెను నెల రోజులకు పైగా కొనసాగించారు. ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ఎస్మాను ప్రయోగించినా, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టించినా, షోకాజ్ నోటీసులు విడుదల చేసినా, కేసులు బనాయించినా, పోలీసుల అరెస్ట్‌లు, లాఠీ చార్జీ, వేధింపులు, బెదిరింపులు చేసినా, అధికారపార్టీ నేతల ఈసడింపులు, హెచ్చరికలు, తిట్ల పురాణం తదితర అనేక విషయాల్లో ఎక్కడా కూడా వెనుకంజ వేయకుండా ధైర్యంగా పోరాడారు. సమ్మెలో భాగంగా రిలే దీక్షలు, 24 గంటల దీక్షలు, నిరవధిక దీక్షలు చేయాల్సి వచ్చింది. ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంలో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో అరెస్ట్‌ల పర్వం సాగించి, కళ్యాణమండపాలను సైతం జైళ్లలాగా ప్రభుత్వం చేయించినా ఎక్కడా కూడా అంగన్‌వాడీలు వెనుకంజ వేయలేదు. చివరకు సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్షాలు ఈ నెల 24న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో చేసేది లేక దిగి వచ్చిన ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ నెల 22 రాత్రి 9 గంటల ప్రాంతంలో మంత్రుల బృందం చర్చలకు పిలిచి అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించక తప్పలేదు. పోరాడితేనే ఫలితాలు వస్తాయని అంగన్‌వాడీల ఉద్యమం మరో సారి నిరూపించిందని చెప్పక తప్పదు.

- రాజు

అత్యాధునిక వైద్య సదుపాయాలతో

ఇండో - యుకె అవ్వయ క్లినిక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అత్యాధునిక వైద్య సదుపాయాలతో నగరంలో తొలిసారిగా ఇండో - యుకె అవ్వయ క్లినిక్స్‌ను శనివారం ఉదయం ప్రారంభమైంది. ఆసుపత్రిని అమెరికాకు చెందిన ప్రముఖ రేడియాలజీ అండ్ ఆర్థోపీడియాక్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ అవనీష్ ఛాబ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో విశేష అనుభవం కలిగిన వైద్యులు డాక్టర్ చాగంటి సుబ్బారావు, డాక్టర్ లక్ష్మీ సునీత చాగంటి ఆధ్వర్యంలో అవ్వయ క్లినిక్‌ను విజయవాడలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలో అంతర్జాతీయ స్థాయి వైద్య ప్రమాణాలతో ఏర్పాటుచేశారని, వైద్య సేవలను పొందాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గుంటూరు మారుతీ మల్టీ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ మారుతీ ప్రసాద్ ఇమ్మడిశెట్టి మాట్లాడుతూ విజయవాడ వైద్య కేంద్రంగా ఉందని అందుబాటులో అన్ని వైద్య సేవలు లభించేలా అవ్వయ క్లినిక్‌ను రూపొందించారని అన్ని సదుపాయాలున్నాయని నగర

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ అవనీష్ ఛాబ్రా

వాసులు అవసరమైన వారికి వైద్య సేవలను పొందొచ్చని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుబ్బారావు చాగంటి, డాక్టర్ లక్ష్మీ సునీత చాగంటి మాట్లాడుతూ జాయింట్ పెయిన్స్‌తో పాటు జనరల్ వ్యాధులకు సంబంధించి చికిత్సను అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి సేవలను అందించేందుకుగానూ అత్యాధునిక వైద్య పరికరలు ఉన్నాయని వ్యాధి నిర్ధారణకు అతి తక్కువ సమయంతోనే చేసి చికిత్సను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, వైద్యులు పాల్గొన్నారు.

క్రీడా విధానాన్ని ప్రకటించాలి : సిహెచ్.బాబూరావు

బహుమతులందజేస్తున్న సిహెచ్.బాబూరావు, కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వని పరిస్థితుల్లో ఒక స్పష్టమైన 'క్రీడా విధానాన్ని' ప్రకటించి, అమలు చేయాలని పౌరసంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. కృష్ణలంక 21వ డివిజన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఆటల పోటీల విజేతలకు శనివారం రాత్రి మణిఎహోటల్ సెంటర్, బియ్యం కొట్ల బజార్ (సుందరయ్య గ్రంథాలయం) సెంటర్లలో బహుమతి ప్రదానం చేశారు. ముగ్గులు, స్లో సైక్లింగ్, రన్నింగ్ తదితర ఆటల్లోని సుమారు 200 మందికి పైగా విజేతలు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆట-పాట,ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బాబూరావు మాట్లాడుతూ...రానురాను క్రీడలకు ప్రోత్సాహం తగ్గిపోతుందని, యువతీ యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడా విధానాన్ని ప్రకటించి, ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇటీవల "ఆడుదాం-ఆంధ్రా" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని, కానీ క్రీడాకారుల నుంచి అంతగా స్పందన కనిపించ లేదన్నారు. ఆడుదాం -ఆంధ్రా ఏమో కానీ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతూ "తాగుదాం-ఆంధ్రా" టైప్‌లో తయారయిందని విమర్శించారు. పౌరసంక్షేమ సంఘం జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...కృష్ణలంక 21వ డివిజన్‌లో ప్రతి ఏటా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆటల పోటీల నిర్వహణకు డివిజన్ ప్రజల సహాయ సహకారాలు ఎంతో ఉందని అన్నారు. క్రమం తప్పకుండా ప్రతి ఏటా నిర్వహించడం, చిన్నారుల దగ్గర నుంచి యువతీ యువకులు ఆట-పాట-ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, పౌరసంక్షేమ సంఘం నాయకులు కోరాడ రమణ, తాడిరమణ, నాయకులు పాల్గొన్నారు.

నేడు వినోద కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజ్ఞానం వినోదాన్ని అందిస్తున్న జీ తెలుగు ఛానల్ ఈ ఆదివారం వినోదభరితమైన కార్యక్రమాలను అందిస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి సిద్ధమైనట్లు ఛానల్ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ప్రభుకుమార్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. ఈ నెల 28న సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోతో పాటు పసందైన వినూత్నమైన కార్యక్రమాలను అందిస్తుందని తెలిపారు. బనావో బేటీకో షేర్ పేరుతో వినోద కార్యక్రమం, వివిధ సూపర్ హిట్ తెలుగుసినిమాలను అందిస్తుందని తెలిపారు.

31న వికలాంగులకు జాబ్ మేళా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉపాధి కల్పన శాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫర్ జాబ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు పలు రకాల ఉద్యోగాల నియామకానికి ఈ నెల 31వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి దేవరపల్లి విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్‌రావు సంయుక్తంగా తెలిపారు. ఈ జాబ్‌మేళా ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవు తుందన్నారు. 18 ఏళ్ల నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి 10వ తరగతి ఆపై చదివిన విభిన్న ప్రతిభావంతులు పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఏడాదికి 1.2 లక్షల నుంచి 3 లక్షల వరకు వేతనం లభిస్తుందన్నారు. తమ విద్యార్హత ధవ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు https://www.ncs.gov.in లింక్ ద్వారా వివరాలు నమోదు చేసుకోగలరు అని తెలిపారు. 8142416211 నెంబరును సంప్రదించాలని సూచించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.